విద్యార్థులు పరీక్షల భయం వీడాలి

• మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 14: పదోతరగతి విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలు రాయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌తో తనకు ఎనలేని సంబంధం ఉందని తాను ఎన్నో సేవా కార్యక్రమాలను ఈ గ్రౌండ్ నుంచే ప్రారంభించానన్నారు. పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటి పది జీపీఏ సాధించాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూట్ మ్యాప్ లను సమర్ధవంతంగా రూపొందించాలి

• అదనపు కలెక్టర్ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నిడమనూరు, మార్చి 14 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సామగ్రిని చేరవేసేందుకు అధికారులు రూట్ మ్యాప్ ను సమగ్రంగా రూపొందించాలని ఎన్నికల సహాయ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సూచించారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలోని 87–నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని తాసీల్దార్లు, పోలీసు అధికారులతో గురువారం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని మొత్తం 34 రూట్ మ్యాప్ లకు సిబ్బంది, సామగ్రి ని తరలించేందుకు అనువుగా హాలియా ఐటీఐ కళాశాలలోని డీ ఆర్సీ కేంద్రం నుంచి గ్రామాలకు రూట్ మ్యాప్ లను సమర్ధవంతంగా రూపొందించి అందజేయాలన్నారు. గతంలో ఉన్న 299 పోలింగ్ కేంద్రాలకు మరో 7 అదనపు పోలింగ్ కేంద్రాలు పెరిగినందున సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేదిక సమర్పించాలని కోరారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బీఎల్ఓ, పది పోలింగ్ కేంద్రాలకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించాలని ఆదేశించారు. సమావేశంలో తాసీల్దార్లు జంగాల కృష్ణయ్య, జయశ్రీ, కిరణ్ కుమార్, త్రిపురారం, ప్రమీల, సరోజ, డీటీసీ డీఎస్పీ విఠల్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది దాడి రాజిరెడ్డి, సీహెచ్. సందీప్, అనిల్ కుమార్ తదితరులున్నారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీవిద్య

మాడ్గులపల్లి, మార్చి 14 : మండలంలోని గుర్రప్పగూడెం గ్రామపంచాయతీలో ఉపాధి హామీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ పోకల శ్రీవిద్యారాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని మిర్యాలగూడ నియోజకవర్గంలో 13 గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున, నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని గ్రామ పంచాయతీ పరిధిలో రూ.20 లక్షలు, చెరువుపల్లి, దాచారం, ఇందుగుల గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలకు రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ షఫీ, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, నాంపల్లి అంజన్‌కుమార్, దాసరి నాగరాజు, కర్ర వెంకట్‌రెడ్డి, కర్ర మల్లారెడ్డి, పందిరి సైదులు, మద్దికుట్ల మంగమ్మ, సైదిరెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ క్యాన్లు

వాటర్‌క్యాన్లు అందిస్తున్న ఎంఈఓ బాలాజీనాయక్

త్రిపురారం, మార్చి 14: మండల కేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో సర్పాల వెంకయ్యయాదవ్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం రూ.10 వేల విలువగల కూల్ వాటర్ క్యాన్లను బహూకరించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

మాల్, మార్చి 14: చింతపల్లి మండలం హరిజనాపురం గ్రామానికి చెందిన తంగెళ్ల లక్ష్మయ్య భార్య అంజమ్మ మాడ్గుల మండలంలోని అనబోయిన పల్లి గ్రామానికి ఓ ఫంక్షన్‌కు వెళ్లి మోపెడ్‌పై తిరుగు పయనమయ్యారు. చింతపల్లి మండ కేంద్రంలోని భారత్ పెట్రోల్ బంక్ వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి అతివేగంగా వచ్చిన కారు మోపెడ్‌ను వెనుక నుంచి ఢీ కొనడంతో లక్ష్మయ్య(64) గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యను మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని దవాఖానకు తరలించారు. లక్ష్మయ్య సోదరుడు వెంకులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు ప్రకృతిపై అవగాహన ఉండాలి

నందికొండ, మార్చి 14 : విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన కల్పించాలని, నేచర్ క్యాంపులు దానికి బాగా దోహదపడుతాయని రాష్ట్ర హరిత దళాల ప్రతినిధి రాజశేఖర్ అన్నారు. హిల్‌కాలనీలోని యూత్ హాస్టల్‌లో మూడ్రోజులుగా చేపడుతున్న జాతీయ హరిత దళాల ముగింపు కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. జాతీయ హరిత దళాల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ఎంపిక చేసిన పాఠశాల విద్యార్థులకు నేచర్ క్యాంపు నిర్వహిస్తామని, ఈ క్యాంపులో నందికొండ చుట్టూ ఉన్న పరిసరాలు, అమ్రాబాద్ టైగర్ ఫారెస్ట్ పరిసరాలపైన అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి లక్ష్మీపతి, రమేశ్, సురేశ్‌గుప్తా, కుర్మారెడ్డి, పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, PARLA AMAR S/o. PARLA RAJALINGAM H.No.6-2-626/10 Sri Sai Residency Sri Nagar Colony, Nalgonda Town and District. Telangana State Pin: 508001, Have change my name to PERLA AMAR, S/o.PERLA RAJALINGAM (New Name).

కావలెను
TS RTC కోదాడ మరియు మిర్యాలగూడ డిపోలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఎలక్ట్రీషియన్ మరియు వెల్డర్ కావలెను. అర్హత టెన్త్ క్లాస్ మరియు ఐటిఐ, జీతం+EPF and ESI కలదు. Cell: 7730805327.
NLG-

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు వెలుబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

• కలెక్టర్ హరిచందన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మార్చి 14: ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నోడల్ అధికారులందరూ ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అన్ని విషయాలపై నోడల్ బృందాలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారి, డీఏఓ అధికారి శ్రవణ్‌ను ఆదేశించారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పీఓ, ఏపీఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు .ఎన్నికల సామగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ సామగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటీరియల్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, డీపీఓ మురళిని ఆదేశించారు. ట్రాన్స్‌పోర్టులో భాగంగా అవసరమైన వాహనాల ఏర్పాటు, అంతర్రాష్ట్ర సరిహద్దులలో, జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులలో సిబ్బంది ఏర్పాటు చేయాలని, ఇందులో పోలీస్, ఆర్టీఓ, ఆర్టీసీ, ఎక్సైజ్ ఉద్యోగులను నియమించాలని ఆదేశించారు. పట్టణ స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, ముఖ్యంగా వలస కూలీలు, దివ్యాంగులు, మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, ప్రత్యేకించి హోం ఓటింగ్‌పై సరైనా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాల్సిందిగా స్వీప్ నోడల్ అధికారి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డిని ఆదేశించారు. సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్పీ రాములు నాయక్, డీఎఫ్ఓ రాజశేఖర్, డీఆర్ఓ రాజ్యలక్ష్మి, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలి

• నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల మార్చి 14 : ఆలయాల అభివృద్ధికి పాలకమండళ్లు కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. స్థానిక కనక దుర్గమ్మ ఆలయ చైర్మన్, పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చైర్మన్‌గా మారగోని ఆంజనేయులు, మరికొందరు ధర్మకర్తలతో ఆలయ ఈఓ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో పని చేసిన ప్రతి కార్యకర్తను కాపాడుకుంటానన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిన్న వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

రామలింగేశ్వర ఆలయ ముఖద్వారానికి భూమి పూజ

ముఖద్వారానికి భూమి పూజ చేస్తున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు

మర్రిగూడ, మార్చి 14 : మండలకేంద్రంలోని భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయ ముఖద్వార నిర్మాణానికి గ్రామశివారులో రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యుడు పానుగోటి అంజన్‌రావు దంపతులు గురువారం భూమి పూజ చేశారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖద్వార నిర్మాణానికియ్యే ఖర్చును తానే సమకూరుస్తానని అంజన్‌రావు ప్రకటించారు.కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పానుగోటి విజయరామారావు, రాపోలు యాదగిరి, గొర్రె నర్సింహ, చెరుకు శ్రీరామ్ గౌడ్ పాల్గొన్నారు.

17 వరకు ధరణి దరఖాస్తుల పరిష్కారానికి గడువు

• కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ రూరల్,మార్చి 14: పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం ఈ నెల 17 వరకు గడువు పొడిగించినట్లు కలెక్టర్ దాసరి హరిచందన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలాల వారీగా షెడ్యూల్ రూపొందించి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ధరణి వెబ్‌సైట్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తు దారులందరూ సంబంధిత తాసీల్దార్ల సంప్రదించాలన్నారు. ఆయా మండలాల వారీగా ధరణి దరఖాస్తుల పై పరిష్కారానికై రూపొందించిన షెడ్యూల్‌ను విడుదల చేశారు.

త్రిపురారం : వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

త్రిపురారం, మార్చి 14 : మండలంలోని చెన్నాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని గురువారం నిర్వహించారు. హెచ్ఎం సైదిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆందోళన చెందవద్దు

హాలియా : పదో తరగతి విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించవచ్చునని చింతగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలుసమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పరీక్ష సామగ్రి పంపిణీ

హాలియా : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీలో పాల్గొన్న సీఐ, ఎస్ఐ

చిట్యాల మార్చి 14 : మండలంలోని వెలిమినేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో నాతి కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పదోతరగతి విద్యార్థులకు గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షురాలు దేశబోయిన స్వరూపా నర్సింహ, హెచ్ఎం నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

• మిర్యాలగూడ రూరల్ : మండలంలోని బి.అన్నారం జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన నారబత్తుల ఉదయ్ తండ్రి జనార్దన్‌చారి జ్ఞాపకార్థం పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్స్, పెన్నులు, పెన్సిళ్లు బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం శిరీష ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో 10 తరగతి విద్యార్థులకు అమ్మనబోల్ స్టూడెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్యాడ్లు, పెన్నులను గురువారం పంపిణీ చేశారు. కార్య క్రమం లోఎస్ఐ అంతిరెడ్డి , ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఉపాధ్యాయులు చింతకాయల పుల్లయ్య, హెచ్ఎం సృజన కుమారి పాల్గొన్నారు.

మైనర్లకు బైక్ ఇస్తే చర్యలు : ఎస్ఐ లచ్చిరెడ్డి

కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ లచ్చిరెడ్డి

నాంపల్లి, మార్చి 14: మైనర్లకు బైక్‌లను ఇస్తే చర్యలు తప్పవని నాంపల్లి ఎస్ఐ లచ్చిరెడ్డి హెచ్చరించారు. మండలకేంద్రంలో గురువారం వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌లు నడుపుతున్నట్లు మైనర్లను గుర్తించి వారిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించి వారి తల్లిదండ్రులను పిలిపించి వారికి కౌన్సెలింగ్ ఇచ్చాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు.

మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా నరేశ్

మిర్యాలగూడ రూరల్, మార్చి 14 : మిర్యాలగూడ రూరల్ ఎస్ఐగా కె.నరేశ్‌ను నియమిస్తూ ఎస్పీ చందనా దీప్తి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఎస్ఐగా పని చేసిన సతీశ్ వర్మ అవినీతి ఆరోపణలు రావడంతో వీఆర్‌కు పంపారు. నరేశ్‌ను మాడ్గులపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు

మాడ్గులపల్లి ఎస్ఐగా శోభన్‌బాబు

మాడ్గులపల్లి, మార్చి 14: మండల ఎస్ఐగా జి.శోభన్‌బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కైగూరు నరేశ్ మిర్యాలగూడ రూరల్‌కు బదిలీపై వెళ్లగా నల్లగొండ సీసీఎస్‌లో పనిచేసిన శోభన్‌బాబు బదిలీపై మాడ్గులపల్లికి వచ్చారు.

'ధరణిలో సమస్యల పరిష్కారానికి రైతులు సహకరించాలి'

మాడ్గులపల్లి, మార్చి 14: ధరణిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి రైతులు సహకరించాలని తాసీల్దార్ పద్మ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ధరణిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రైతులు దరఖాస్తు చేసుకున్నందున ఈనెల 15న మండలంలోని భీమనపల్లి, కోయలపాడు, గోపాలపురం, కేశవాపురం, కన్నెకల్, కుక్కడం, పూసలపాడు గ్రామాల్లో, 16న బొమ్మకల్, కల్వలపాలెం, తోపుచర్ల, చెరువుపల్లి గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది వస్తారని, వారికి రైతులు సహకరించి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు అక్తర్‌అలీ, రేణుక ఉన్నారు.

సేవ్ బర్డ్ క్యాంపెయిన్‌లో పాల్గొనాలి

నకిరేకల్, మార్చి 14 : వేసవిలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు ప్రజలు తమ ఇళ్లలోని వరండ, బాల్కనీల్లో పిట్ట గోడలపై నీటి చిప్పలు ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల విద్యాసాగర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో కోరారు. దానికి సంబంధించిన ఫొటో, చిన్న వీడియో తీసి డాక్యుమెంట్ మోడ్‌లో అడ్రస్, ఫోన్ నంబర్‌ను ప్రపంచ పిచ్చుకల దినోత్సవం మార్చి 20 లోపు సెల్ నంబర్ 9849821212 వాట్సాప్‌కు పంపి సేవ్ బర్డ్ క్యాంపెయిన్‌లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమాన్ని పిల్లలతో చేయిస్తే బాగుంటుందని, ధాన్యపు చిప్పలను కూడా ఏర్పాటు చేసి పక్షుల మనుగడకు దోహదపడాలని కోరారు.

గుర్తు తెలియని మహిళ మృతి

చందంపేట, మార్చి 14 : దేవరకొండ బస్సు డిపో పక్కన ఓ బిల్డింగ్‌పై బుధవారం రాత్రి గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాల ప్రకారం.. ఆర్టీసీ డిపో పక్కన ఓ భవనంపై మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నర్సింహులు తెలిపారు. కాగా మహిళది ఆత్మహత్య లేక హత్య అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కార్ల్ మార్క్స్‌కు నివాళి

నిడమనూరు, మార్చి 14 : కమ్యూనిస్టు సిద్ధాంత కర్త కార్ల్ మార్క్స్ 141 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ కార్యాలయంలో గురువారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొండేటి శ్రీను పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి కోటేశ్, కుంచం శేఖర్, వింజమూరి శివ, కిరణ్ పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి

దోపిడీకి పాల్పడిన దంపతులకు రిమాండ్

• కారు, 15 గ్రాముల బంగారం స్వాధీనం

నీలగిరి, మార్చి 14 : జల్సాలకు అలవాటు పడి ఒంటరి వాళ్లను కారులో డ్రాప్ చేస్తామని ఎక్కించుకుని కత్తులతో బెదిరించి బంగారం, డబ్బు దోచుకుంటున్న దంపతులను పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి కారు, 15 గ్రాముల బంగారు గొలుసు, రెండు కత్తులు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ డానియల్ కుమార్‌తో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన చిమట గోపికృష్ణ కారు డ్రైవర్‌గా పని చేస్తూ భార్యతో గొడవ కావడంతో విడాకులు తీసుకొని అక్కడే ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో సత్తెనపల్లిలోనే ఓ కర్రీ పాయింట్‌లో పని చేస్తున్న చింతల మహేశ్వరితో పరిచయం ఏర్పడడంతో వీరిందరూ పెళ్లి చేసుకున్నారు. జల్సాలకు అలవాటు పడడంతో డబ్బులు సరిపోకపోవడంతో దోపిడీలకు పాల్పడాలని దంపతులు నిశ్చయించుకున్నారు. ఈ నేపథ్యంలో సత్తెనపల్లికి చెందిన దుగ్గి కృష్ణారావు హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నాడు. ఈనెల 10న సత్తెనపల్లిలో బంధువులు చనిపోవడంతో ఆయన వచ్చాడు. కార్యక్రమం పూర్తి కావడంతో తిరిగి హైదరాబాద్‌కు వెళ్లేందుకు రాత్రి 10 గంటల సమయంలో పిడుగురాళ్లలో బస్సు కోసం ఎదురు చూస్తుండగా బాధితుడు ఒంటరిగా ఉన్నది దంపతులు గమనించారు. హైదరాబాద్‌కు వెళ్తున్నట్లు చెప్పి కిరాయికి తెచ్చిన కార్‌లో ఎక్కించుకొని బయల్దేరారు. హైదరాబాద్‌కు వెళ్తుండగా కృష్ణారావు కారులో నిద్రలోకి జారుకున్నాడు. గమనించిన దంపతులు నల్లగొండ వచ్చిన తర్వాత కారును బైపాస్ నుంచి కాకుండా పట్టణంలోకి వచ్చి దేవరకొండ రోడ్డు మీదుగా కొత్తపల్లి గ్రామ శివారులోని గంగమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. అక్కడ కారు నిలిపి బాధితుడిని కత్తులతో బెదిరించడంతో కృష్ణారావు తన మెడలోని బంగారు చైన్ ఇచ్చాడు. అనంతరం బాధితుడిని అక్కడే వదిలేసి వెళ్లాడు. బాధితుడు నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం మర్రిగూడ బైపాస్ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నం చేయగా రూరల్ ఎస్ఐ శివకుమార్ సిబ్బంది వారిని పట్టుకుని విచారణ చేశారు. నేరం ఒప్పుకోవడంతో వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసును త్వరగా ఛేదించిన ఎస్ఐ శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ ఎం. వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ తిరుమలేశ్, ఇతర సిబ్బందిని ఆయన అభినందించి నగదు పురస్కారం అందించారు.

రోడ్ల అభివృద్ధికి 850 కోట్లు

• మంజూరు చేసిన కేంద్ర సర్కారు
• 31 రాష్ట్ర రహదారులను 435 కి.మీ.మేర అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు

హైదరాబాద్, మార్చి 14 (నమస్తే తెలంగాణ) : తెలంగాణలో 31 రాష్ట్ర రహదారుల విస్తరణ, ఆధునికీకరణ పనుల కోసం కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ రూ.850 కోట్లు మంజూరు చేసింది. సెంట్రల్ రోడ్డు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (సీఆర్ఎఫ్ఐ) కింద రాష్ట్రానికి నిధులు కేటాయించింది. ఈ నిధులతో 31 రహదారులను 435.29 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల రాష్ట్రంలో స్థానిక పర్యాటకం, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. పర్యాటక అభివృద్ధిని ప్రోత్సహించడం, రవాణా మౌలిక సదుపాయాలను మెరుగుపరుచడం వల్ల కొత్త ఉద్యోగావకాశాలు కూడా లభిస్తాయని వెల్లడించారు. జిల్లాల వారీగా సుమారు 31 సింగిల్ లేన్ రోడ్లను డబుల్ లేన్ రోడ్లుగా మార్చేందుకు, నిజామాబాద్, వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మం తదితర జిల్లాల్లో రహదారులపై పదికి పైగా వంతెల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించిన ఆర్అండ్‌బీ శాఖ, నిధుల కోసం ఇటీవలే కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించింది. రోడ్లకు రూ.801.28 కోట్లు, వంతెనలకు రూ.335.30 కోట్లు కలిపి మొత్తం రూ.1,136.58 కోట్లు ఖర్చవుతుందని అంచనాలు రూపొందించారు. ఈ నేపథ్యంలో కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ గురువారం సీఆర్ఎఫ్ఐ కింద రూ.850 కోట్లు మంజూరు చేసింది. దాంతో సూర్యాపేటలో ఐడీవోసీ సూర్యాపేట–బీబీగూడెం అలాగే నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో బొమ్మకల్ రోడ్డు వయా మంగాపురం, మునుగోడు–నాంపల్లి రోడ్డు, పీడబ్ల్యూడీ రోడ్డు–నాంపల్లి వయా పస్నూర్ రోడ్డు డబుల్ లేన్ రోడ్డుగా మారనున్నాయి.

నల్లగొండలో లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని వినతి

నీలగిరి, మార్చి 14 : నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ శివారు విలీన ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణం విస్తరణ కోసం టీఎఫ్ఐడీసీ పథకం ద్వారా మంజూరైన రూ.55 కోట్లలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిధులు మంజూరు చేయాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. నల్లగొండ పట్టణ శివారు విలీన ప్రాంతాల లింకు రోడ్లు 20 యేండ్ల పూర్వం వేసిన రోడ్లు మరమ్మతులు లేక కంక ర తేలి కంపచెట్లు పెరిగి ప్రయాణానికి తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు.

కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

మిర్యాలగూడటౌన్, మార్చి 14 : రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చి న హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన రైతువ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అప్పట్లో రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారని గుర్తు చేశారు. దీనికి కేంద్రప్రభుత్వం తలొగ్గి కొత్తచట్టాలను రద్దు చేస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని హామీలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి, రాంమ్మూర్తి, వినోద్ నాయక్, రాంరెడ్డి, గోవింద్‌రెడ్డి, చౌగాని వెంకన్న, రామకృష్ణ, శ్రీను, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

చెత్త బుట్టల పంపిణీ

చిట్యాల, మార్చి 14 : మండలంలోని 1వ వార్డు శివనేనిగూడెంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గురువారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్ రెడ్డి తడి, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తడి పొడి చెత్తను వేర్వేరు బుట్టల్లో వేసి మున్సిపాలిటీ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరేందర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, రెముడాల లింగస్వామి, మల్లేశ్, శేఖర్, సైదులు, పెద్దులు, మహేందర్ రెడ్డి, మహలింగం,సహదేవులు పాల్గొన్నారు.

చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న త మున్సిపల్ చైర్మన్ చినవెంకట్‌రెడ్డి

ప్రకటన

నా క్లయింట్ అయిన గాయం సుజాత, W/o.కే.శే.అనిల్‌రెడ్డి, R/o. H.No.4-10-527, శ్రీరాంనగర్, డి.వి.కె. రోడ్ నల్లగొండ పట్టణం & జిల్లా గారి తరపున ఇచ్చు ప్రకటన ఏమనగా! నా క్లయింట్ యొక్క ప్లాట్స్ యొక్క Original విక్రయ దస్తావేజులు. D.No.1)17214/2022, 2)17215/2022, 3) 17216/2022, Dated: 29-10-2022, SRO-Nalgonda ద్వారా సంక్రమించినవి, జిరాక్స్ షాపునుండి ఇంటికి వచ్చుచుండగా ఎక్కడో పడిపోయినవి. సదరు మూడు Open House Plots No.191, 192, 193 సర్వే నెం.357, 358 & 456 విస్తీర్ణం: 200 Sq Yards (167.22 Sq.mtrs) ఒక్కొక్కటి అనగా మొత్తం:600 Sq.yards (501.66 Sq.mtrs) సదరు ప్లాట్స్ హద్దులు: ఉత్తరం: Plot No.146, దక్షిణం:30feet రోడ్డు, తూర్పు:Plot No.194, పడమర:Plot No.190 ఎవరికైనను పై దస్తావేజులు దొరికినచో నా క్లయింట్‌కి తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయమై ఏదేని అభ్యంతరములు ఉన్నచో వారం (7) రోజులలోగా ఈ క్రింది అడ్రస్‌కి ఫోన్ చేసి సంప్రదించగలరు.
నల్లగొండ.
14-3-2024 సం/-
అయ్యాళపు వెంకటనారాయణరెడ్డి
న్యాయవాది
H.No.5-11-101
Shanthi Nagar-IIIrd Lane
Nalgonda (Town & Dist)-508001
Ph: 9848757222

Process No.1-A
(Under Order – V, Rule – 20 of CPC)
In the court of the court of the Hon'ble Prl. Jr. Civil Judge, R.R. District, AT: L.B Nagar
O.S.No.697 of 2022
Between:-
Gandham Sridevi ...Plaintiff
And
G. Sunandha & others ...Defendants
To,
Defendant No.2
G. Radhika, D/o Late. G. Rama Rao, Aged about 46 years, Occ.: House wife, R/o 18-1516, Raghavendra Colony, Miryalaguda, Nalgonda District, Telangana State.
Defendant No.3
G. Raghunandan Rao, S/o Late. G. Rama Rao, Aged about 43 years, Occ.: Software employee, R/o 18-1516, Raghavendra Colony, Miryalaguda, Nalgonda District, Telangana State.
Whereas, the above said plaintiff has instituted the above suit against you for recovery of money, you are hereby summoned to appear before Hon'ble Prl. Jr. Civil Judge Court, R.R. District, at LB Nagar in person or by a pleader on the 27th day of March, 2024 at 10:30 AM to answer the same, failing which the suit will be disposed of ex parte.
//BY THE ORDER OF THE COURT//
Sd/- **KONDA SRINIVAS,** Advocate
Off.:3-3-222, LBNagar, Hyd-500074, Telangana State. M:9030923923